# MASTER C.V.V.

**B.R.T.R. Yoga Samacharam No. 1- 09**
Editor : **P.S.R. Sarma**
Associate Editors :
**R. Krishna Murthy, J. Narayana Murthy**

## CONTENTS

Editorial .................................................................2
యోగ నోట్స్ (పి.యన్.పంతులుగారు) మీడియం .......... 3
యోగము – ప్రేమ – ఆకర్షణ ............................... 5
ఎం కోర్సు, సాధన .......................................... 12
అనంతపురం జిల్లా ఆత్మకూరు ............................. 15
సమావేశములు ............................................. 16
కీ॥శే॥ కొలవాసి జానకిరామశర్మ........................... 17
కీ॥శే॥ చింతపల్లి శారదాంబగారు .......................... 19
అపరిగ్రహం ................................................ 24
Letter ....................................................................40

**B.R.T.R. YOGA SAMACHARA KENDRAM**
5-63, R.M.S.Colony, **Tadepalli - 522 501.**
Phone : 08645 - 273740, Cell : 9849530824



C.V.V. (January'09).p65 Shreesai Graphics Proof 1

## EDITORIAL

We pray the most reverred gracious and worshipful Master C.V.V. to bless us all with purity, pure love, sympathy and co-operation.

# ఒంగోలు యోగ స్కూల్

## యోగ నోట్స్

(గత సంచిక తరువాత భాగము)

## పి.యన్.(పోతురాజు నరసింహంపంతులుగారు) మీడియం

ఆ రోజులలో యోగాన్ని గురించి ఎక్కువగా అర్ధం చేసికొనేవారు కాదు. ఇప్పుడు మనయోగ ప్రాధాన్యత ఆయనకు బాగా తెలియవచ్చింది. యోగ వర్కింగ్ ఫలితము బాహ్యంగా దేశప్రభుత్వ విధానములో ప్రకటింపబడితే, అంతరికంగా యోగసాధకుల శరీరములలో తెలియబడుతూ ఉంటుంది. ఆరిజన్ నుండి బయలుదేరిన అణువు, తరంగ రూపములో సముద్రములోని అలలవలె పడుతూ లేస్తూ పయనించి పైకిలేచుట, క్రిందికి పడుట అనే పరస్పర వ్యతిరేక క్రియలు సృష్టిలో కూడ కనబడతాయి. ఉదాహరణకు ఉత్సాహము, నిరుత్సాహము అనునవి ఒకదాని వెంట ఒకటి అనుసరిస్తూ ఉంటాయి. సృష్టి అంతా ఇలా ద్వంద్వములతో కూడియున్నది. ఉదా : వెలుతురు – చీకటి; వేడిమి – చల్లదనము ; సుఖము – కష్టము. సాధకుని జీవితములో కూడ ఏదో ఒక సమయంలో



C.V.V. (January'09).p65 Shreesai Graphics Proof 2

'నిరుత్సాహము' అనేది తప్పదు. ఇట్టి సమయములలోనే, కుంగిపోకుండ విశ్వాసము నమ్మకముల ఆసరాతో ముందుకు సాగిపోతుండాలి. అప్పుడు మాస్టర్ గారు ఆ దుస్థితిని అధిగమించటానికి కావలసిన శక్తిని ప్రసాదిస్తాడు. ఆశ్చర్యమేమంటే ఇలాంటి అనుభముల ద్వారా మనము క్రమ క్రమముగా నూతన జ్ఞానమును పొందగలము. యోగములో చేరే సమయంలో సాధకులు ఏ స్థితిలో నుందురో అలాగే స్వీకరించి వారు ఏరకంగా ఉండాలో అలా మారుస్తుంది.

**మన యోగము :** యోగము ద్వారా మనలోని లోపములు సరిదిద్దబడి తుదకు మనము దివ్యమానవునిగా ఎలా మారుతామో అర్ధము చేసికొనటానికి ఒక మంచి ఉదాహరణ చెప్పబడింది. కోడిగుడ్డుపై డొల్ల చాల కఠినంగా ఉంటుంది. కాని లోపల గల పదార్థములో అనేక మార్పులు జరుగుతుంటాయి. లోపల కోడిపిల్ల పూర్తిగా తయారుకాగానే, అది తనను చుట్టుకొనియున్న కఠినమైన డొల్లను ఛేదించుకొని బయటికి వస్తుంది. ఇదే విధంగా మనలో ఆదివ్య శరీరము ఏర్పడినపుడు, అది మన స్థూలశరీరమును ఛేదించుకొని ప్రకటీకృతమౌతుంది. మనము జాగ్రత్తగా పరిశీలించ గలిగితే మనలో జరుగుచున్న ఈమార్పులను గమనించవచ్చును.

# యోగము - ప్రేమ - ఆకర్షణ

గౌతమబుద్ధుడు, ఏసుక్రీస్తు - ప్రేమమూర్తులు. వారి వద్దకు వచ్చిన వారందరు వారి ఆకర్షణ శక్తికిలోనయినారు. ఈ ఆకర్షణ శక్తి వ్యక్తుల మధ్య ఉంటే దానిని ప్రేమ అని, ప్రాణరహితమైన వాని మధ్య ఉంటే దానిని ఆకర్షణ అని అంటాము. రెండూ ఒకటే. ప్రేమకు దూరము ఆటంకము కాదు. బుద్ధిక్ నిర్వాణిక్ ప్లేన్సు నుండి ఫోర్స్‌వర్కు చేయాలంటే అనేకమంది కలిసి పనిచేయవలసి ఉంటుంది. అప్పుడు నీవు వేరు. నేను వేరు అనే భావన విడనాడాలి. కొందరు యోగ సాధకులు కొంతవరకు డెవలప్‌మెంట్ సాధించిన తరువాత కూడ అహంకారమును విడనాడలేరు. ప్రజాస్వామ్యము అనేది ఒక ఆధ్యాత్మిక భావన కూడా. ప్రతి ఒక్కరు అందరి కొరకు పనిచేయాలి అందరు ప్రతి ఒక్కని క్షేమం కొరకు పాటు పడాలి. సహకారమంటే ఇదే. సృష్టిలో కష్టములను తప్పించుకోలేము. వీనిని అధిగమించి ఆధ్యాత్మికంగా ముందుకు సాగిపోవటానికి, మనలో అట్టి సమయములలో నెలకొను జడత్వమును పారద్రోల టానికి, మనలో ప్రవేశించి వర్కు చేయు హయ్యర్‌ఫోర్సెస్‌కు (మాస్టర్‌గారి కరుణకు లేక 'స్పిరిట్'కు, మన శరీరానికి (మేటర్‌కు) ఘర్షణ జరుగుతుంటుంది. ఇది తప్పదు. లౌకికంగా కూడా ప్రపంచములో అభివృద్ధి సాధించాలంటే నిత్యము ఇతరులతో పోటీపడక తప్పదు. ఒకరిని మించి ఒకరు బాగు



C.V.V. (January'09).p65 Shreesai Graphics Proof 3

పడాలని ఇలా పోటీపడటం వలన అహంకారము పెరుగుతుంది. అలాంటి వ్యక్తిగత పోరాటం అనేక సమస్యలకు మూలము అవుతుంది. ఈ సూత్రము దేశములకు కూడ అనువర్తిస్తుంది. దేశముల మధ్య ఆర్థిక సమస్యలు, ఇతర సమస్యలు తలెత్తినపుడు సహకార భావమొక్కటి తగిన పరిష్కారము. ఇలా చేయటం వల్ల, అన్ని దేశములలోని మానవులందరు సుఖంగా ఉండగలరు. అనగా నేను, నాది, నాదేశము అనే భావనకు బదులు, మనము అనే భావన చాల గొప్పది. మన యోగంలో కూడా 'ఈ' (మనము) ప్రిన్సిపుల్ ప్రధానము. అందుచే లౌకికంగా కాని, ఆధ్యాత్మికంగాని, అందరి కొరకు ఒకరు ఒకరి కొరకు అందరు అనే సహకార భావము మానవాళికి మేలు చేకూర్చును. నేను, నాది, నాడెవలప్‌మెంట్, అనే భావన త్యజించి 'ఈ' ప్రిన్సిపుల్ అనుసరించాలి. మన యోగమును గురించి మాట్లాడేటప్పుడు కూడ మన యోగము అనే పేర్కొనాలి. ఎందుకనగా ఇది సర్వ మానవుల ఉద్ధరణ కొరకు వచ్చినది కాని ప్రత్యేకంగా ఒకరికొరకు లేక ఒక వర్గము కొరకు కాదు. మన కిష్టమున్నా లేకున్నా, మన సహసాధకులతో కలిసి పనిచేయటం అందరికి మేలు. దీనిని ఒక సిద్ధాంతముగా అంగీకరించి అమలు చేయాలి.

విడిపడటం అనేది, మెంటల్ రూపలెవెల్ నుండి మొదలయింది. ఆ తరువాత నక్షత్రములు, గ్రహములు, రాశులు, గ్రహాధిపతులు, - ఇలా అధికార గణము సృష్టింపబడినది. వర్కింగంతా పైలెవెల్స్ నుండి క్రిందికి జరుగుతుంటుంది.

మనలో వర్కింగ్‌కు మూలమైన హయ్యర్ ఫోర్సెస్‌ను మనము చూడలేము. కాని వాని ఫలితమును, ఆ శక్తుల వలన (గ్రహ ముల వలన) తయారైన మానవులను మనము చూడ గలము. మన శరీరములు హయ్యర్ లెవెల్స్ నుండి క్రిందికి దిగివచ్చు శక్తిని గ్రహించే విధంగా మనము తయారు కావాలి. ఈ రకంగా ఆదివ్య శక్తిని గ్రహించు శక్తి పెరుగుచున్న కొలది మనము ఆ దివ్యశక్తి ప్రభావమును, దాని తీరు తెన్నులను అర్ధము చేసికొనగలము. చర్చల వల్ల ఏమియు ప్రయోజనము లేదు. మనకు కావలసిన దానిని సాధించే వరకు ప్రాక్టీసు వదలరాదు. నేను చెప్పిన విషయములు నీవు నమ్మినా నమ్మకపోయినా ఆచరణలో పెడుతూ పోతే, కొంతకాలానికి సహజంగా నీకే దీనియందు నమ్మకము కుదురుతుంది. అంతేకాదు ఆ ఫోర్సు మనలోనికి ఎలా చొచ్చుకొని పోతున్నది, యోగ వర్కింగ్ ఎలా జరుగుచున్నది మొదలగు వివరాలు మనకు అర్ధము కావటం జరుగుతుంది. నూతనంగా యోగములో చేరిన వారు క్రమ క్రమంగా ఎదగవలసి ఉంటుంది. మన నడవడి ఆదర్శ ప్రాయంగా ఉండాలి.

మన ఆలోచనలన్నింటికి మూలస్థానము కుండలిని. కుండలిని వైబ్రేషన్స్ వలన గిడ్డినెస్(మత్తు) కలుగుతుంది. ఇలా ఎందుకు జరుగుతుంది. ఆలోచించండి.

'తానే పరబ్రహ్మము' అనే అనుభూతిని మన యోగములోనే సాధ్యము. సాధకుని శరీరములో కూడ అనేక



C.V.V. (January'09).p65 Shreesai Graphics Proof 4

మార్పులు జరగాలి. అంతవరకు ఆ అనుభూతి కలుగదు. దృఢ విశ్వాసములో సాధన కొనసాగిస్తే ఇది సాధ్యమే. ఆధ్యాత్మికంగా గమ్యము చేరటానికి చేసే ప్రయత్నమునకు మధ్యలో అనేక ఆటంకములు, సమస్యలు తప్పవు. వీనిని మనము పరీక్షలుగా భావించాలి. సాధనా క్రమంలో కలుగు భయము సందేహము ఇలాంటివే. నైతిక బలంతో వీనిని ఎదుర్కొనాలి. దీనికి విశ్వాసము అత్యవసరము. ఈ కార్యక్రమములో వీలైనంతమంది సాధకులు కలసి కృషి చేయాలి. అందుచేతనే సాధకులు తరచు కలసి సాధన చేయటం మంచి ఫలితాన్ని ఇస్తుంది. మరియు సానుభూతి, సహకార భావము పెరుగుతుంది.

**గ్రహములు - మన యోగము :** మనలో జరుగు యోగ యాక్టివిటికి గ్రహములు తోడ్పడుచున్నవి. ఇది వరలోలేని నూతన శక్తులను విడుదల చేస్తున్నవి. గ్రహములన్ని సమిష్టిగా ఈ కార్యక్రమంలో పాల్గొనుచున్నవి. ఇటీవల విజ్ఞాన శాస్త్రజ్ఞులు కూడా, విశ్వములో ఇది వరలోలేని నూతన శక్తులు పనిచేయు చున్నవని, జాగ్రత్తగా గమనిస్తే 'వైబ్రేషన్స్' అర్ధమగునని తెలియ చేసినారు. తత్ఫలితంగా మానవులలో మానసికమైన మార్పులు సంభవించుచున్నవని వారు తెలియచేసినారు. మనము క్రమ క్రమంగా కాని, దీనిని తెలిసికోలేము. "అడగండి. అది మీకు ఇవ్వబడుతుంది." అని బైబిలు సూక్తికి మన విషయము వేరు కాదు. అంతా శ్రీవారే చూచుకుంటారు అనే భావన సరికాదు. కొంత కాలము సాధన చేసిన తరువాతనైనా ఈదృక్పథం

మారాలి. 'సత్యము' తెలిసికోవాలని, అందుకవసరమగు జ్ఞానము కలగాలని మనము దృఢంగా సంకల్పించుకోవాలి. కొన్ని సందర్భాలలో, దీర్ఘంగా ఒక విషయాన్ని గురించి ఆలోచించటం వల్ల కూడా ఫలితముంటుంది. ఎల్లప్పుడు సత్యమే పలకాలి అనే నియమము కష్ట సాధ్యమేమో గాని అసాధ్యము కాదు. ఇదే విషయాన్ని తరుచు మననము చేస్తూ ఉంటే క్రమంగా అది సాధ్యమవుతుంది. సంకల్పానికున్న బలమట్టిది.

**పునర్జన్మ :** దీనిని అందరు అంగీకరిస్తారు. ఈ జన్మలో జరుగు సంఘటనలకు గత జన్మలో మనము సాధించినది పునాది. పొలము దున్ని, తయారుచేయబడిన దనుకుంటే నేరుగా విత్తనములు చల్లవచ్చును. యోగ ప్రవేశము కూడా పూర్వజన్మ సుకృతమును బట్టి ఉంటుంది. ఒక వ్యక్తి అర్హతను, ఈ జన్మలో వాని కార్యకలాపములను బట్టి నిర్ణయించలేము. ఈ జన్మలో యోగానికి ఒక వ్యక్తి అర్హుడుకాడు అని, అనిపించినా కూడా వ్యక్తి యోగ సాధకుడవటం జరుగుతుంది. అలా జరగటం పూర్వజన్మ పరిపాకమే. వాని అర్హత ఏమిటో వెంటనే అర్థము కాకపోయినా తరువాత కాలమే నిర్ణయిస్తుంది. భిన్నత్వంలో ఏకత్వం సాధించటానికి మూలమైన పరిశుద్ధ ప్రేమ (నిష్కామ ప్రేమ/ ప్యూర్‌లవ్)ను అర్థం చేసికొనటం, ఫిజికల్ లెవెల్‌లో కష్టము. హయ్యర్ ప్లేన్సులోనే మనము మాస్టర్‌గారి కరుణవలన దీనిని తెలిసికొనగలము. దీనికి కూడ పూర్వజన్మ సంస్కార ముండాలి. 'ప్యూర్‌లవ్' అనేది అనుభవ పూర్వకముగా తెలిసికొన



C.V.V. (January'09).p65 Shreesai Graphics Proof 5

వలసినదే కాని, ఎంతగా వివరించినా ప్రయోజన ముండదు. స్వామి వివేకానంద అనుభవ వేదాంతమును గురించి చెపుతూ శారీక బలము మాత్రమే మనలను గమ్యము చేర్చదని, వేదాంత విజ్ఞానము కూడ ఆవశ్యకమని తెలిపినారు. ఒక రకంగా ఇదియును పూర్వ సత్యము కాదు. మన యోగము సిద్ధించుటకు ఆలస్యమగుచున్నదని అందరకు తెలిసిన విషయమే. ఈ ఆలస్యమువలన సత్యము భూమిపై స్థిరపడుటకు, తగిన ఏర్పాట్లు స్థిరపడుచున్నవని గ్రహించవలెను. నిరాశకులోను కాకుండ యోగమును విశ్వాసముతో అనుష్ఠించుటకు కావలసిన శక్తిని శ్రీవారు ప్రసాదించెదరు. "లక్ష్యము తప్పక నెరవేరుతుంది. ఐతే మీరు విబేధములను మరచి ఐక్యంగా ఉండాలి." (పనిచేయాలి) అని మాస్టర్‌గారు ఒక సారి సెలవిచ్చారు. ఒకసారి కె.యస్. అనే మీడియముతో వారు ఇలా అన్నారు. గాంధి తన లక్ష్య సాధనకై 'ప్రేమ' అనే సూత్రముననుసరించారు. ప్రేమ భూతదయ – వీనికి గల శక్తి అమోఘము. శిలా సదృశమైన హృదయమును గూడ కరిగించును. సత్యము అహింస, ప్రేమ అనే సాధనముల ద్వారా వారు ఎంతో పేరు ప్రతిష్ఠలు గల వారిని సైతము ఆకర్షింపకలిగారు. వారిలో కాంటర్బరి ఆర్చి బిషప్ ఒకరు. (ఇంగ్లాండ్‌లోని ఒక పేరొందిన క్రైస్తవ మతాధికారి.) ఆంగ్లజాతికి ఇది గర్వించదగిన విషయము. భారత దేశము భిన్న భిన్న మతములకు కులములకు, తెగలకు, వర్గములకు ఆలవాలము. ఈ రకమైన భిన్నత్వము, వేర్పాటు

భావము ఇంకెక్కడ కానరాదు. భారతదేశము ఐకమత్యము సాధించిన ఎడల, దీని ప్రభావము వలన ప్రపంచములో కూడ అనేక తెగలు, అడవిజాతివారు ఉన్నారు. మిక్కిలి అనాగరికులైన కొండజాతివారున్నారు. మరొక వైపు నాగరికులు, సంస్కారము కలవారున్నారు. ఇక్కడ కనుక ఐక్యత, సమానత్వము సాధించకలిగితే, ప్రపంచములోని దేశములు విబేధములు మరచి ఐక్యంగా ఉంటారు.

**అచ్చులు :** ఆంగ్ల భాషలో ఐదు అచ్చులున్నవి అవి ఎ, ఇ, ఐ, ఒ, యు అనునవి. ప్రస్తుతము ఈ ఐదు మాత్రమే ప్రచారములోనున్నవి. ఇంకా మనకు అందుబాటులోనికి రావలసినవి మరి రెండు కలవు. అప్పుడు అచ్చులు 7 అవుతవి. ఈ ఏడు అచ్చులు సమిష్ఠి శబ్ద స్వరూపము కై అనేది మనకు తెలిసిన తరువాతనే మనము ఆశబ్దమును ఉచ్చరించకలము. ప్రస్తుతము మన అంగిట్లో, (కంఠములో) ఆ శబ్దము పలకటానికి అనువైన కంఠనాళముల ఏర్పాటు లేదు. ఆ ఏర్పాటు జరుగుచున్నది. మాస్టర్ గారు ఈ విషయమును గురించి మననముచే యమన్నారు. సత్యమేమంటే ఆ రెండు అచ్చులు కూడ సృష్టిలోనికి వచ్చినవి. కాని మన దాకా ఇంకా రాలేదు. ఆనూతన శబ్దము మనకంఠము నుండి బయల్వెడలటానికి ముందు ఏడు దశలున్నవి. ఈ దశలన్నింటికి మూలమైన శబ్దమేదో దానిని గురించి, కళ్లు తెరచి, ప్రాక్టీస్‌లో ఆలోచించండి. అనగా అన్ని శబ్దములకు మూలమైనదేదో దానిని తెలిసికొనుటకు యత్నము చేయండి.



C.V.V. (January'09).p65 Shreesai Graphics Proof 6

## M కోర్సు సాధన

భృక్త రహిత తారక రాజయోగ ప్రవక్త, మాస్టరు సి.వి.వి. గారు. వీరే నూతన యోగమునకు నిర్దేశకుడు, వీరి సూచనలే ఈ మార్గమునకు శిరోధార్యములు ఆచరణ యోగ్యములు, అనుసరణీయములు. వీరిని సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపులుగా భావించడం సాధకుల ప్రథమ కర్తవ్యము. వీరు వారు ఇచ్చిన కోర్సుల గురించి, చెపుతూ ఈ కోర్సులలోని నామములు అథారిటేటివ్ ఆటో బయోగ్రాఫిక్ అనమటోపిక్స్, అనగా సామాన్య శబ్దము, అర్థము, రూపము ఒకటిగాగల పదార్థము అనగా బ్రహ్మ పదార్థము మాత్రమే ఈ స్థితి కలిగి ఉంటుందని అనుకొనవచ్చు అనగా నామములు అన్ని బ్రహ్మశక్తి యుతములు అని తలంచవచ్చును ఒక్కొక్క నామము ప్రాక్టీసు చేయునప్పుడు అద్భుతమైన శక్తి విడుదలయి మానవశరీరములో సృష్టిలో కూడా మార్పులు జరుగుట గమనించదగును. వారు మన కందించిన కోర్సులలో ఎమ్. కోర్సు ఈయోగమునకు మూలగ్రంధము అనగా మాస్టర్ కోర్సు లేక, Man Moulching కోర్సు లేక Moulding కోర్సుగా చెప్పకొనవచ్చును. దీనిలో అన్ని విషములు నిక్షిప్తము చేయబడిన పరమ పవిత్ర గ్రంథము, నూతన మానవశరీర నిర్మాణము జరుగవలసిన విధానము, గ్రహ రాసులలో రావలసిన మార్పులు దేవగణ, ఋషి గణములతో రావలసిన మార్పులు. అది ఇరి అననేల సమస్త

సృష్టిని పరిపూర్ణ గతికి నడిపించు విధానమంతా కూర్చిన గ్రంధము

ఈ కోర్సును మాష్టరు సి.వి.వి. గారు ఒంగోలు మాష్టరు (ఎమ్.ఎన్‌గారికి) ప్రాక్టీసు నిమిత్తము వ్రాతప్రతిని పంపుతూ, రానితో 16.3.22 తేదిన వ్రాసిన ఉత్తరములో దీనిని అనగా ఈ ఎమ్ కోర్సు పుస్తకము అత్యంత పవిత్రమైనదిగా భావించి దీనిని ప్రార్ధనా మందిరములో ఉంచుకొనవలెనని, దీనిని ప్రాక్టీసు చేయు విధానము తెలుపుతూ రోజుకు 30 నామములు చొప్పున ఉదయం గాని, సాయంత్రం గానీ 1/2ని ప్రాక్టీసు. 1/2 రెస్టు పాటించ వలెనని సాధకులు అందరు క్రమము తప్పక ప్రాక్టీసు పూర్తి చేయాలని అత్యవసర సమయములో ప్రాక్టీసుకు హాజరు కాని వారు మరుసటి దినమున బాకీ పడిన నామములు ప్రాక్టీసు చేయవలెనని, ఆతదుపరి మిగతా వారితో కలువవలెనని వ్రాయబడి ఉన్నది. అసలు ప్రతి భద్రముగా దాచబడి ఉన్నది. దీనిని క్రితములో యోగా జర్నలులో ప్రచురించుట కూడా జరిగినది. కనుక కోర్సుల ప్రాక్టీసు విషయంలో మాష్టరు సి.వి.వి. గారు నిర్దేశించిన నియమములు పాటించుట సాధకులకు శిరోధార్యముగా భావించవలెను. ఈ సంవత్సరం జరిగిన సహస్రసాధక సమ్మేళనము, విజయవాడలో ఈ ఎమ్ కోర్సు పుస్తకము రూపమున ముద్రించి, ప్రతి వారికి పంచినారని విన్నాము. చాలా సంతోషము. కానీ హర్షించదగ్గ విషయం కాదు. ఎందుకనగా మాష్టరు సి.వి.వి.గారే స్వయంగా



C.V.V. (January'09).p65 Shreesai Graphics Proof 7

దాని ప్రాక్టీసు విధానము, దాని పవిత్రతను మనకు ఉత్తర రూపములో అందించగా దానికి భిన్నముగా దానిలో ప్రాక్టీసు విధానము సూచించుట మరియు రోగనివారణను ప్రాక్టీసు చేయమనడం చాలా శోచనీయాంశము. సమస్త సృష్టి విధానము మార్చి పరిపూర్ణ స్థితికి తీసుకొనిపోగల ఎమ్ కోర్సు నామములు రోగనివారణ చేయుట అనునది నిస్సంశయము. కానీ ఈ కోర్సు రోగనివారణకు వాడుకొనుట పిట్టపై బ్రహ్మాస్త్ర ప్రయోగమే అవుతుంది. రోగనివారణకు అనేక మార్గాలు ఉన్నాయి. సక్రమమైన సాధన చేసుకొన్న సాధకులకు అప్రయత్నంగా ఆరోగ్యం చేకూరడం సామాన్యమైన విషయము. దీనిని ప్రతి సాధకుడు గమనించియే ఉండవచ్చు. ఈ విధమైన సొంత అభిప్రాయాలతో సాధన చేయమనడం యోగ చర్యలు సక్రమముగా జరుగకపోగా సాధకులను అయోమయ స్థితిలో పడవేయడం అవుతుంది. తద్వారా యోగ అభివృద్ధి కుంటుపడటం యోగ ప్రణాళిక కాలయాపన అవటం జరుగుతుంది. దీనిని గమనించి M కోర్సు పుస్తకములు తీసుకున్న సాధకులు అనగా మాష్టరు యోగ విధానాన్ని సక్రమంగా తెలుసుకుని సాధన చేస్తున్న వారు ఈ M కోర్సు పుస్తకాన్ని పరమపవిత్ర గ్రంథంగా భావించడానికి తగిన స్థానము కల్పించగలరు. M కోర్సు ప్రాక్టీసు కూడా ఎవరికి వారు కాకుండా అనుభవజ్ఞులైన సీనియర్ సాధకుల సూచన మేరకు వారితో ప్రాక్టీసు చేయడం చాలా మంచిది. దీనివలన M కోర్సు యొక్క పూర్ణానుభవము

పొంది సరియైన ఫలితమును పొందగలరని ఆశిద్దాం. ప్రతి సాధకులు M కోర్సు పుస్తకము పొందిన వారు సాధకులు కాని యెడల ముందుగా మాష్టరు గారు సాధనకు ఉపక్రమించి కొంత కాలము తదుపరి M కోర్సును సీనియర్ సాధకుల ద్వారా ప్రాక్టీసు చేయగలరని మనవి. అంతా మాష్టరుగారి దయ.

ట్రిక్ వర్క్‌ను గమనించండి. అదే ట్రూత్ వర్కుగా భావించవద్దని మాస్టరు గారు కూడా సూచించినారు. కనుక ఆటో రైటింగ్స్ మాష్టరుగారే స్వయంగా చెప్పారని భావించడం ఇతర సాధకులను నమ్మించ ప్రయత్నించడం యోగ భ్రష్టతకు దారితీస్తుందని గ్రహించగలరు.

*– టి.ఎస్.శాస్త్రి, హైదరాబాదు.*

## అనంతపురం జిల్లా ఆత్మకూరు

2008 నవంబర్ 2 ఆదివారం యోగ సమావేశము జరిగినది. ఉదయము జనరల్ ప్రేయర్ ఉ.10.20 – 12.00 ఎర్త్ మౌల్డింగ్ ప్రిన్సిపుల్ మరియు మ.12.00 మెరిడియన్ ప్రేయర్ మ.12.30 ఇండిపెండెన్స్ కోర్సు మ.1.00 శాంతి ప్రేయర్స్‌తో ముగిసినది. 20 మంది సాధకులు పాల్గొన్నారు. అనంతపురం నుండి సి.హెచ్. రామచంద్రప్ప, కె. గోపికృష్ణ కళ్యాణదుర్గం నుండి కె.మల్లిఖార్జున గుప్త గంగవరం నుండి శివప్ప మరియు ఇతర సాధక మిత్రులు వచ్చి పాల్గొన్నారు. టిఫిన్, భోజనాలు ఏర్పాటు చేయడమైనది.



C.V.V. (January'09).p65 Shreesai Graphics Proof 8

# సమావేశములు

### యోగస్కూలు, పిడుగురాళ్ళ డిశంబరు కాన్ఫరెన్స్ రిపోర్టు

పిడుగురాళ్ల యోగస్కూలులో డిశంబర్ 29,30,31 తేదిలలో యోగ ప్రార్ధనా సమావేశములు జరిగినవి. ఈ కాన్ఫరెన్స్‌లో సాధకులు మాస్టర్స్ ఎడ్జస్ట్ మెంటు కోర్సులో కొన్ని ప్రార్ధనలు, ఎర్త్ మౌల్డింగ్ ప్రిన్సిపుల్, 13 ప్లానెటరి ఫోర్సెస్, 7 ఎడ్జస్ట్‌మెంట్స్ యోగ వర్కింగ్స్ అండ్ ఎడ్జస్ట్‌మెంట్స్ కర్మ పరిహారము కొరకు కొన్ని ప్రార్ధనలు –1913లో మాస్టర్ గారు స్పెషల్ కాన్ఫరెన్స్‌లో చేయించిన ప్రార్ధనలు – ప్రాక్టీస్ చేసిరి. 31వ తేది మధ్యాహ్నము శ్రీ జానపాటి నారాయణమూర్తిగారు, కర్మ, జన్మలు, అపరిగ్రహము సాధక ధర్మములు – మొదలగు విషయములను గురించి సాధకులకు అనేక విషయములు తెలియచేసిరి. ఇటీవల శరీరము చాలించిన, పిడుగు రాళ్ల యోగస్కూలు సీనియర్ సాధకులు కొలవాసి జానకిరామశర్మ చింతపల్లి శారదాంబ గార్ల ఆత్మలు ఉద్ధరింపబడాలని మాస్టర్‌గారిని ప్రార్ధించటం జరిగింది. రాత్రి 12 గంటలకు మెండియన్ న్యూఇయర్, శాంతి ప్రార్ధనలతో సమావేశములు ముగిసినవి.

**సెక్రటరీ, యోగస్కూలు పిడుగురాళ్లు**

# కీ॥శే॥ కొలవాసి జానకిరామశర్మ



మన యోగములో చేరి సాధన చేయటం ఒక అదృష్టము. అలాంటిది 68 సంవత్సరములకు పైగా సత్యయోగ సాధన శ్రద్ధగా కొనసాగించిన సీనియరు యోగసాధకులు కొలవాసి జానకిరామశర్మ గారు 5.12.2008 తేదిన మాస్టర్ గారి సన్నిధికి చేరుకున్నారు. వీరు గుంటూరు జిల్లా మాచవరం మండలము, పిన్నెల్లి గ్రామస్తులు. పిడుగురాళ్లలో యోగస్కూలు 1939 మార్చి 21వ తేదిన ప్రారంభమయింది. వీరు మరుసటి సంవత్సరము డిశంబరు కాన్ఫరెన్స్‌లో యోగంలో చేరారు. అనతి కాలములోనే మాస్టర్ యం.బి.యస్ గారి, అనుంగు శిష్యుడిగా, ఆంతరంగికుడిగా, సేవకునిగా సాధక వర్గములో పేరొందిరి. గురువుగారితో, మిక్కిలి చనువుగా మాట్లాడే సాధకులు వీరొక్కరే. కాన్ఫరెన్స్‌లలో, తోటిసాధకులకు తన యోగానుభవములను తెలియచేసి, వారికి ఉత్సాహము కలిగించేవారు. నూతనంగా యోగములో చేరిన వారికి, యోగమును గురించి, గురువుగారిని గురించి వివరించి, వారికి యోగము నందు భక్తి శ్రద్ధలు కలుగునట్లు చేసేవారు. మీదు మిక్కిలి వీరు మాటకారి. పది మాట్లాడినా, ఇతరులను నొప్పించకుండా, హాస్య సంభాషణ



C.V.V. (January'09).p65 Shreesai Graphics Proof 9

చేసేవారు. సంగీతము సాహిత్యములందు అభినివేశమున్నది కాన్ఫరెన్సు రోజులలో ప్రార్థనల అనంతరము సాధకులు బయట చేరి ముచ్చటించు కొనే సమయములలో ఒక్కొక్కసారి గురువుగారి కోరిక మేర, అష్టపదులనో, కృష్ణలీలా తరంగములనో భక్త రామదాసు కీర్తనలనో హృద్యముగా గానము చేసి ఆహ్లాదపరచేవారు. వీరు కుశాగ్రబుద్ధి, పెద్ద చదువులు చదవలేదు కాని ఇంటి పనులలోను, వ్యవసాయ పనులలోను ఏదో ఒక నూతన సాధనములు తయారు చేసి తోటివారి మెప్పు పొందేవారు. పంతులుగారు (గురువుగారు) రోజు బావిలోని నీరు తోడి తొట్టి నింపటం, శ్రమించటం, చూచి, శర్మగారు ఒక పుల్లీ, రెండు బక్కెట్లు, చేనతాడు, ఉపయోగించి, తక్కువ శ్రమతో సులభముగా నీరు తోడే యాంత్రిక విధానమును ఏర్పరచారు.

వీరు సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేసి 1980లో పదవీ విరమణ చేసిరి. రిటైరయిన తరువాత గుంటూరులో పెద్ద కుమారుని వద్ద విశ్రాంతి జీవనము గడిపిరి. 2000 సంవత్సరము వరకు పిడుగురాళ్ళలో జరుగు ప్రతి కాన్ఫరెన్స్‌కు హాజరయ్యే వారు. ఆ తరువాత వీరి ఆరోగ్యము కుంటుపడటం వల్ల పిడుగురాళ్ల రావటం తగ్గిపోయింది. 1999లో పిడుగురాళ్ల

యోగస్కూలు 60 సం॥లు పూర్తిచేసికొన్నపుడు ఒకసారి వచ్చిరి. 2007లో మాస్టర్ గారి జన్మదినం సందర్భముగా యోగ స్కూలుకు, మిక్కిలి శ్రమకోర్చి కారులో వచ్చి, శాంతి భవనము లోనికి చక్రములనమర్చిన కుర్చీ సాయముతో వచ్చి చివరిసారిగా ఆ కాన్ఫరెన్స్‌లో పాల్గొనిరి. వీలుంటే మరొక సారి రాగలనని చెప్పిరిగాని, అలా జరుగలేదు. జీవిత చరమాంకములో శారీరకంగా, మానసికంగా అనేక బాధలనుభవించినా, అంతిమ ఘడియలకు ముందు, "సి.వి.వి. నమస్కారము" అనుకుంటూ శరీరం వదిలి వేసినారు. ఇంతకంటే అదృష్టమేమున్నది.

## కీ॥శే॥ చింతపల్లి శారదాంబగారు

పిడుగురాళ్ల యోగస్కూలులో మారెళ్ల బసవశేషగిరిరావు గారిచే (మాస్టర్ యమ్.బి.యస్) ఇనిసియేషన్ చేయబడిన వారిలో మరొకరు కనుమరగయినారు. చింతపల్లి శారదాంబగారు నాకు అక్కగారు. నాకంటే రెండేళ్లు పెద్ద. పిడుగురాళ్ల ప్రక్కనే ఉన్న బ్రాహ్మణపల్లి అనుగ్రామము వీరి నివాసము. ఆస్తికులుగాని కుటుంబమునకు కొడలుగా వెళ్లటం ఈమె దురదృష్టము. మాస్వస్థలము మాచవరం మండలమునకు చెందిన మోర్జంపాడు మాదిశ్రోత్రిదుకుటుంబము. దేవుడు,



C.V.V. (January'09).p65 Shreesai Graphics Proof 10

దేవతార్చన, భజనలు, యోగము - వీని కాలవాలమైన కుటుంబములో పుట్టి, పెళ్లికాగానే, ఇందుకు పూర్తిగా భిన్నమైన వాతావరణములో జీవనము సాగించవలసి రావటం ఆమెకెదురయిన మొదటి సమస్య. అక్కడ భక్తి యోగానికి గాని, మన యోగానికి గాని - అవకాశము లేదు. అందుచే మనసులోనే భగవన్నామము చేసుకుంటూ, ఆదర్శ గృహిణిగా కాలంగడిపేది. ఆమెకు వివాహమై అత్తవారింటికి పోయేనాటికి మా ఇంటిలో నేను, మాతల్లిదండ్రులు, మారెండవ అక్క గారు - యోగము చేసి కొనేవాళ్లము. కాపురమునకు వెళ్లిన తరువాత, తాను కూడ పద్ధతి ప్రకారము పిడుగురాళ్ల మాస్టర్‌గారి వద్ద యోగంలో చేరి యోగసాధన చేయాలనే సంకల్పమున్నా, భర్తకు మామగారికి ఆధ్యాత్మిక విషయములలో ఏ మాత్రము ఆసక్తి లేకపోవటంవల్ల, నిస్సహాయురాలై మనసులో బాధపడుతూ ఉండేది. సంసారములో ఆటుపోట్లు అది వ్యాధులు, ఎప్పుడూ బాధిస్తూ ఉండేవి. అధైర్యపడక భారమంతా మాస్టర్‌గారికే వదిలివేసి, తనకోరిక నేరవేరునట్లు చేయమని ప్రార్థిస్తూ కాలం గడిపేది. నేను ఎండాకాలము సెలవులలో వారింటికి వెళ్లి వస్తుండేవాడిని. ఏ కారణమో తెలియదుకాని, వారింట్లో పెద్దలకునాఎడ సద్భావమేర్పడినది. ఇలా ఒకసారి వాళ్లింటికి వెళ్లినపుడు మా

అక్కగారు రహస్యముగా తన పరిస్థితి తెలియపరచి, ఏదో ఒక విధంగా యోగములలో చేరేలాగా, చేయవలసినదని కోరింది. నేను చిన్నవాడిని పెద్దలతో ఏమి మాట్లాడకలను ఐనా మాస్టర్‌గారికి నమస్కరించి, ఆమె భర్తకు మామగారికి ఆమె యోగంలో చేరటం వల్ల, గృహిణిగా ఆమె బాధ్యతలకు ఏ మాత్రము ఇబ్బంది ఉండదని, మాస్టర్‌గారి దయవలన, వారి కుటుంబమునకు మేలు జరగ గలదని చెప్పినాను. మాస్టర్‌గారి సంకల్పము వలన, అయిష్టముగానే వారిద్దరు సరేనన్నారు. యోగంలో చేరునప్పుడు గురుదక్షిణ– నేనేఇచ్చి, పిడుగురాళ్లలో 27.8.1950 తేదీన యోగములో చేరటానికి కారకుడనైనాను అప్పటి నుండి శరీరము చాలించే దాకా శ్రద్ధగా యోగం చేసికొన్నది. చాలకాలం వరకు, తన ఇంటిలో పెద్దలకు ఇష్టములేని పని కనుక బాహాటంగా వారు చూస్తుండగా 6గం॥లకు ప్రార్థన చేసుకొనటం కుదిరేది కాదు. ఏరాత్రి పూటనో, మగవారింట లేని సమయములోనో రహస్యంగా సాధన చేయటం కుదిరేది. ఇదే కారణం వల్ల యోగ కాన్ఫరెన్స్‌లకు ఆమె ఎప్పుడూ రాలేదు. ఏదో ఒక సందర్భములో మోర్జంపాడు వెళ్లి తిరుగు ప్రయాణములో పిడుగురాళ్లలో దిగి, కొన్ని గంటలు, మా పెద్ద అక్కగారింట్లో గడిపి, ఆ తరువాత బ్రాహ్మణపల్లి వెళ్ళేది.



C.V.V. (January'09).p65 Shreesai Graphics Proof 11

పిడుగురాళ్లలో ఉన్న ఆ కొద్ది సమయంలో రహస్యంగా యోగాశ్రమానికి వెళ్లి, యోగములు చెప్పించుకొని, గురువుగారి ఆశీస్సులు పొందుతూ ఉండేది. ఒకసారి మాస్టర్ గారు "ఎందుకమ్మా నీవు అకాలంలో వస్తావు 6 గం॥ ప్రార్థనకు వస్తే బాగుంటుంది కదా! అని సూచించారు. ఆమె దుఃఖముతో తన ఇంటి పరిస్థితి వివరించి తాను యోగం చేసికొనటం ఇంటిలోనికి వారికి ఇష్టములేనందున, ఇలా చేయవలసి వస్తున్నదని విన్నవించుకొన్నది. పంతులుగారు మిక్కిలి జాలిపడి, ధైర్యం చెప్పి కాలక్రమేణ అన్ని చిక్కులు తొలగిపోవునని, స్వేచ్ఛగా యోగం చేసికొనే రోజు వస్తుందని, ఇంటిలోని వారందరూ యోగం చేసుకుంటారని, చెప్పి పంపినారు. ఆ తరువాత కొంత కాలానికి, ఆమె భర్త కూడా యోగంలో చేరినాడు. కాని కొద్దిరోజులకే సాధన మానివేసినాడు. మా పెద్దతల్లి యోగ సాధకురాలు. ఆమె ఒంగోలు మాస్టర్ గారి శిష్యురాలు. శారదాంబ గారి చిన్నతనంలో, ఒకసారి గురజాలలో దిడుగు గోపాలకృష్ణమూర్తి గారింటికి, ఒంగోలు మాస్టర్ గారు వచ్చారు. మా పెత్తల్లి, మా అక్కయ్యను తీసికొనిపోయి మాస్టర్ గారి దర్శనము చేయించింది. "మా చెల్లెలి కూతురు. చక్కగా పాటలు పాడుతుంది", అని చెప్పగా, వారు ఈమెచే పాటలు పాడించి,

సంతోషపడి, ఆమెను ఆశీర్వదించినారు. వారి ఆశీర్వాద బలము వలననే, ఇంటిలోని వారికి ఇష్టము లేకపోయినా ఆమె యోగములో చేరే భాగ్యము కలిగింది. ఆమె లౌకిక జీవితం, ఎప్పుడు సమస్యలవలయమే! బహుసంతానము, పిల్లలకు పెద్దలకు రోగాలు నొప్పులు తనకెప్పుడూ అనారోగ్యము – ఇలా ఎన్నో సమస్యలు బాధలు, మనోవేదన. ఐతే ఆమెకు మాస్టర్ గారి ఎడగల ఎనలేని విశ్వాసమే, ఆమెకు రక్షగా ఉండేది. తన కష్టాలన్నింటిని, మాస్టర్ గారికి నివేదించుకొని స్వామీ! మీ దయ – అని భారం వారిపై వేయటం, చిత్రముగా, ఆ సమస్యలు తీరటమో, లేక మనోవేదన తొలగిపోవటమో జరిగేది. ఈమె తన యోగ జీవితాన్ని గురించి, అనుభవాలను గురించి 2007, ఆగష్టులో ప్రచురించబడిన "మాస్టర్ యం.బి.యస్.శతాబ్ది స్మారికలో సవివరంగా తెలియజేయటం జరిగింది. గత 10 సంవత్సరములుగా ఆమె గుంటూరులో ఉన్నది. నిరంతరము భగవన్నామము, మాస్టర్ గారి నామము చేసుకుంటూ, చక్కగా యోగసాధన చేసుకుంటూ, చరమదశలో ఒక్కరోజు శారీరక బాధలననుభవించి తన 82వ ఏట 26-12-2008వ తేదీన మాస్టర్ గారి సన్నిధికి చేరుకున్నది. వారి ఆత్మకు మాస్టర్ గారి ఆశీస్సులు, మార్గదర్శకత్వము లభించుగాక!

**– రాజశేఖరుని కృష్ణమూర్తి**



C.V.V. (January'09).p65 Shreesai Graphics Proof 12

# అపరిగ్రహం

"పరిగ్రహ అనగా గ్రహించుట. అపరిగ్రహ అనగా గ్రహించకుండా ఉండుట. తనది కాని దానిని దేనినైనా గ్రహించకుండా ఉండుట. తనకు కలిగిన దానితో తృప్తి పడి జీవనమును సాగించవలయును. కూడబెట్టుట కూడదు. తన సంసార అవసరములకు మించి సంపాదనా ధ్యాస ఉండ కూడదు. కుటుంబ పోషణార్థము తప్ప ఇతర వృత్తులయందు కాలమును వృధా చేయరాదు. ఇది రాజయోగ సాధకులు పాటించవలసిన మాస్టరుగారు చెప్పిన ముఖ్య నియమము.

మనకు అందరకు తెలిసినట్లుగా కర్మ విమోచనమునకు గాని పాప పరిహారమునకు గాని, జాతకములో పాప గ్రహ కారకత్వ విమోచనమునకు గాని దానము ఇచ్చుట పరిపాటి. దాన ప్రక్రియలో ఇచ్చిన వారి కర్మను పుచ్చుకొను వాడు గ్రహించుట జరుగును. అనగా దానము వలన దాన మిచ్చిన వారి కర్మ (తన ఎదుగుదలకు ప్రతిబంధకము) ఆ వస్తువు ద్వారా గ్రహించిన వారికి చేరును అని, ఆచేరిన దానిని గ్రహించిన వారు తన శక్తి సామర్థ్యయోగాగ్ని ద్వారా దానిని దగ్ధము చేసుకొనుటయో లేక అనుభవించుటయో చేయవలసి ఉన్నది. ఇక్కడ ఒక వస్తువు ద్వారా ఒకరి ఊహాలను ఇంకొకరికి మార్పిడి చేయుట జరుగుచున్నది. ప్రతి వస్తువుకు సూక్ష్మాతి

సూక్ష్మస్తితులు వున్నవని నమ్ముట వలన ఇది సాధ్యమగును అని తెలియుచున్నది. ఒక అనుబంధము ద్వారా సూక్ష్మాతి సూక్ష్మ స్థితులుస్పందనలను ఒకరి నుంచి ఇంకొకరి లోనికి అందించుట కుదురునని తెలియుచున్నది.

మన సిష్టం లోని ఆత్మ తన శ్వాశ ద్వారా ఉఛ్వాశ సిశ్వాశలు చేస్తూ తనను తను శుభ్రపరచుకొనుచున్నది. తను ఉఛ్వాశ సిశ్వాశల ద్వారా తను గ్రహించిన దానిని శుభ్రపరచి తనకు కావలసిన ప్రాణమును గ్రహించి మిగిలిన వాటిని విడిచిపెట్టుట దాని స్వభావము. దీనినే ప్రాణాయామము అంటారు. ఈప్రాణమును గ్రహించుటకు అవసరమయిన శరీర అవయవ నిర్మాణమును తను ఏర్పాటు చేసుకొను చున్నది. అట్లు ఏర్పాటు చేసుకొనుటలో భాగమే ఇంద్రియ నిర్మాణ ప్రక్రియ.

మన సిష్టంలో గల అన్ని లెవెల్స్ లోని ఆత్మ స్థితులు ఈ ప్రాణాయామమును నిరంతరము తమ తమ పరిధులలో తన తనమును కాపాడుకొనుట జీవి యొక్క ముఖ్యలక్షణము.

తన తనమును కాపాడుకొనుచూ తన స్థితిని ఉన్నత పరచుకొనుట దాని యొక్క ఇంకొక ముఖ్య లక్షణము.

ఈ కార్యక్రమములో తనకు గల శాఖ ఉపశాఖలలోని ఆత్మతత్వము, క్రమముగా తన అస్థిత్వమును క్రింది లెవెల్ నుండి అత్యున్నత లెవెల్ వరకు ఎదుగు ప్రయత్నములో జన్మ పరంపరను కొనసాగించు కొనుచున్నది.



C.V.V. (January'09).p65 Shreesai Graphics Proof 13

మానవ జన్మ గాని, లేక ఒక సిష్టం లోని ప్రతి లెవెల్ లోని రూప స్థితి గాని ఆ లవెల్‌లో దాని మొదటి స్థితి అయిన "nil నుండి మొదలయి 1/4, 1/2, 3/4, ఆ తరువాత 1/0 స్థితికి చేర్చును. అది ఆ తరువాత తన పైలెవెల్‌ను రూపస్థితిగా మార్చుట కొరకు పైలెవెల్‌ను ఊహగా ఏర్పరచుకొనును. ఆ లెవెల్ కంటే అధిక ప్రమాణ ఆత్మస్థితి నుండి ప్రాణమును గ్రహించి క్రింది లెవెల్ యొక్క ఊహాను నింపి ఆ లెవెల్‌లో ఏర్పడిన ఊహకు అస్థిత్వమును కలుగచేయును. ఈ విధముగా ప్రాణమును పైలెవెల్ నుండి గ్రహించుటను డైరెక్ట్ లైన్ అంటారు. ఇట్లు కాక ప్రాణమును గ్రహముల నుండి, శ్వాశ వలన జరుగు రసాయనిక మార్పుల ద్వారా గ్రహించుట వలనను పొంద వచ్చును. ఇట్లు కాక One point లెవెల్ నుండి సరాసరి గ్రహించుటను new direct line అంటారు.

క్రింది లెవెల్ తన సంకల్పముద్వారా ఊహగా ప్రతి లెవెల్ యొక్క రూపస్థితి నిర్మించుకొని దానిని క్రమముగా 1/4, 1/2, 3/4, 0, లుగా నింపుట జరుగ వలసి ఉన్నది. పరిణామ క్రమములో ఆత్మ తన అస్థిత్వమును క్రమముగా ఉన్నత పరచుకొన వలసి ఉన్నది. ఈ ఊహను మాష్టరు గారు Vacaent అన్నారు. మనకు గల అస్థిత్వమును క్రమముగా Vacaent less గా చేయుచూ అన్నింటి కంటే ఉన్నత ప్రమాణ స్థితిని రూప స్థితిలో ఇముడ్చుటయే ఈయోగ లక్ష్యము.

ఈ ఊహ ఆత్మస్థితి యొక్క begin నుండి బయలు

దేరును. ఏదైనా ఒక రూపము ఏర్పడవలెనన్న ఆ రూపము యొక్క అస్థిత్వమునకు కావలసిన అన్ని విధములయిన స్థితులను వాటి వాటి begin స్థితిలో సంకలన పరచి ఆయా స్థితులను ఒక దగ్గరకు చేర్చి, ఒక సమీకరణముగా చేసి, ఆ begin నుండి క్రమముగా పైన చెప్పినట్లుగా 1/4, 1/2, 3/4, 0 (full) ఒక స్థితి తరువాత ఇంకొక స్థితిగా ఏర్పరచి అది ఏర్పడిన స్థితి నుండి క్రమముగా ఒక అరూప స్థితి, ఆతరువాత ఒక రూప స్వభావముతో నిర్మాణము చేయబడును. మన విశ్వము లోని ప్రతి పదార్ధము అన్ని స్వభావముల సంకలన స్థితియే. మన యోగ సాధన ప్రయత్నము అంతా తన స్వస్వభావ రూప నిర్మాణము. ఈ ప్రయత్నములో ఇతర స్వభావములను తన నుండి తీసివేయుట యోగ సాధనా మార్గము. అందువలననే మన సిష్టము లోనికి గ్రహించిన ప్రతి పదార్ధమును ప్రాణ స్థితి వరకు విభజించి తన అస్తిత్వమునకు వాడు కొనుట జరుగు చున్నది. ఇదియునూ కాక తన యొగా వర్కింగ్ జరుగుటకు new direct line principle ద్వారా ప్రాణమును గ్రహించి ఉపయోగించుకొను చున్నది.

విశ్వ ప్రణాళికలో involution ద్వారా సంకలీకరణము చేయుచూ మన యొక్క ఇండివిడ్యుయాలిటీ చేయు ప్రయత్న మును అడ్డుకొనుట జరుగుచున్నది. ప్రతి మానవునకు సంకల్పము, సంకల్పించగల సామర్ధ్యము, తన ఆత్మ ప్రమేయ ముతో ఇండివిడ్యుయాలిటీ, పర్సనాలిటీల ద్వారా తన యొక్క



C.V.V. (January'09).p65 Shreesai Graphics Proof 14

హింట్ లెవెల్స్ నుండి తన సిష్టం లోను బయటను ప్రతి అస్థిత్వ స్థితి యందు ప్రవేశించి దానిలో తన సంకల్ప ప్రభావమును ప్రభావితము చేయుట అనునది సాధారణముగా మనము గ్రహించునటువంటిదే. అందువలననే ఒకరు కోపముతో చూచిన దానికి తగినట్లుగా అవతల వ్యక్తి ప్రతి స్పందించుట, ఆనందమును ఇతరులతో పంచుకొనినప్పుడు మిగిలిన వారు ఆనందపడుట మొదలగునవి. ఈ సంకల్పమునకు ఆహారము వలన, ఇది నాది (possession) అనుకొనుటవలన, పుష్టి, శక్తి, సామర్ధ్యము, గుణము, కలుగును.

మనము గ్రహించిన దృశ్యము, వస్తువు, ఆహార పదార్ధములు మొదలగునవి మన సిష్టం లో క్రమముగా (dis-solve) కరిగి, జీర్ణమయి పోయివును. అందువలన దాని స్థూల స్థితి క్రమముగా ద్రవముగా, ఆవిరిగా, అగ్నిగా, ఆకారముగా రూపముగా, అరూపముగా, చివరకు దాని మొదలుగా, ప్రతి స్థితి మన సిష్టం లోని విశాల స్థితి యందు కలిసిపోవును. చివరకు దాని మొదలుగా మన మొదలునందు ఉండిపోవును. మరల దాని ఊహ వచ్చినప్పుడు అది దాని మొదలునుండి ఒక ఊహా చిత్రముగా మన ఊహ యందు మొలకెత్తును. ఇట్లు కాక అది exhaust కావలయును. అనగా క్రమముగా క్షీణించవలయును. దీని కొరకు యోగాగ్ని అవసరము.

మనము మన సిష్టం లోని మనది కాని ఇతర స్వభావ స్థితులను తొలగించు కోనవలయుననిన ఆ స్వభావములతో

కూడిన వాటి వృత్తులను అనగా వాటి ఆది స్థితుల ద్వారా ప్రకంపింపచేయు బీజ స్థితులను తీసివేయ వలయును. ఇది చాల కష్టముతో కూడిన ప్రక్రియ. ఆ పదార్ధము జీర్ణమయిన మాత్రమున దాని వృత్తులు తొలగిపోవు. వాటిని సమూలముగా నాశనము చేయుటకొరకే మాష్టరు గారు ప్రతి కోర్సులోను world wonders అయిన సంకలనీకరణ స్తితులను తొలగించుకొనుటకు అనేక నామములు ఇవ్వటము జరిగినది.

ఒక చిన్న ఉదాహరణగా నా గైడ్ అయిన JKM గారు చెప్పిన అనుభవమును ఇక్కడ చెప్పవలసి ఉన్నది. వారు యోగములో చేరక ముందు ఒకసారి ఒక కోడి గ్రుడ్డును తినుట జరిగినది. ఆ తరువాత యోగములో చేరిన చాలా రోజుల తరువాత వారు సాధన చేయు సమయములో లోపల నుండి కోడి కూత వినబడినది. అనగా అంతర స్థితులలో గల దానిని బీజ స్థితి ప్రాణమును గ్రహించి ఆ లెవెల్ లోనే ఒక రూపమును తీసుకొనినది అని తెలియుచున్నది. దీనిని బట్టి ఆహారము స్థూలముగా జీర్ణమయినను దాని అంతర్ స్థితులు మన అంతర్ స్థితులలో పేరుకొని ఉన్నట్లుగా అర్ధమగుచున్నది. ఈ సూక్ష్మ స్థితులను మన సిష్టం నుండి బయటకు నెట్టి వేయుటకు మన యోగ సంబంధమున ఉపయోగపడినట్లుగా గ్రహించ గలుగు చున్నాము.

అలాంటి సూక్ష్మ స్థితులు మనలో ఉండి చాలాకాలము తరువాత ప్రభావితము చేయునా అని అనుమానము రావచ్చును.



C.V.V. (January'09).p65 15 Shreesai Graphics Proof

మనకు తెలిసిన హోమియో మందునందు 3x, 6x, ... 30, 200, 1million, 100million, ఈ విధముగా వివిధ పొటెంసీలలో కలవు. ప్రతి అధిక తర పొటెంసీని ఉత్పత్తి చేయుటకు దాని క్రింది ప్రొటెంసీని మాత్రమే ఉపయోగించెదరు. ఒక గ్రాము స్థూలముగా గల మందును 10 గ్రాముల ఆల్కహాల్ ను కలిపి బాగుగా చిలికి, 1x ను తయారు చేస్తారు. ఈ 1x గా గల మందు నుండి ఒక గ్రాము తీసికొని పై విధముగా 2x ను తయారు చేస్తారు. ఈ విధముగా మందు స్తూల స్థితి క్రమముగా సూక్ష్మాతి సూక్ష్మస్థితికి చేరును. ఈ మందులను ఎలాంటి కెమికల్ పరీక్షల ద్వారా కూడ వాటి మూల పదార్ధమును గుర్తించలేము. కాని వాటి ప్రభావము వాటి స్తూల స్థితి సూక్ష్మాతి సూక్ష్మస్థితిలో అవి పని చేయు కాలము ఒక డోసు వేసు కొనిన తరువాత ఆరు నెలల పైన పని చేయును. అనగా సూక్ష్మాతి సూక్ష్మస్థితి గల హోమియో మందు చాలా కాలము మన సూక్ష్మ ఆవరణ నుండి స్థూలము వరకు తన వస్తు గుణ దీపిక ప్రకారం తన ఔషధి గుణమును చాలా కాలము ప్రకాసింప చేయును. దీనినిబట్టి స్థూల జీర్ణక్రియకు అందని స్థితుల నుండి మనము గ్రహించిన పదార్ధ సూక్ష్మతనము సూక్ష్మ స్థితులలో స్థిత అయి ఉండగలదు అని తెలియుచున్నది.

ప్రతి వస్తువు నందును ఆత్మ స్థితి కలదు అని మనకందరకు తెలుసు. ఏ వస్థువునయినను తీసుకొని దానిని సూక్ష్మాతి సూక్ష్మముగా విభజించుకొనుచూ పోయిన, ఇది, అది

అని అవగాహన కాని స్థితిని ఆత్మ అంటాము. ఇలాంటి ఆత్మకు తనదైన స్వభావము ఉంటుంది. ఆ స్వభావపు స్వంత రూపమును తయారు చేసుకొను నట్లుగా దానికి కావలసిన సాధన సంపత్తిని మన యోగము మనకు అందించింది.

ప్రతి సాధకుడు తన ఆధ్యాత్మిక ఉన్నతిని పొందవలయుననిన తన ఊహ(vacant) ద్వారా తన తనమును ఆ ఊహగా గల తన ప్రతి ఉన్నత దశను one point ప్రమాణముతో సంపూర్ణముగానింపవలెను. అనగా అది తప్ప ఇంకొకటి అందులో ఉండుటకు అవకాశము లేనట్లుగా నింపవలెను. ఈ ప్రక్రియ కొరకు vacant ను మరి ఏ ఇతర స్వభావ ఊహలతో అది ఉండకుండా చూచుట యోగ సాధనలో ఒక అంశము. ఇతర ఊహలు మన ఊహతో కలిసి పోయి ఉండకున్న మన ప్రయత్నము సులభము. లేకున్న ముందుగా ఇతర ఊహలను తీసివేయుట కొరకు మనము చేయు యోగ సాధనను ఉపయోగించవలసి వచ్చును.

పరిగ్రహణ వలన సాధనకు ప్రతి బంధక మయిన వృత్తులు మనలోనికి వచ్చి చేరుటను తనని తను ఉద్ధరించుకొను ప్రయత్నము చేయు సాధకులు నిరోధించుట తన సాధనకు ఉపకరించును. అపరిగ్రహముగా సాధకుడు ఉండి తనకు ఉన్నదానితో తృప్తిపడి ఇతరుల నుండి ఏమీ ఆశించక, గ్రహించక లక్ష్యసిద్ధికి యోగ సాధనా ప్రయత్నము చేయవలెను. తెలిసి తీసుకున్నా, తెలియక తీసుకున్నా, ఆ వస్తువు ఆ వస్తువు యొక్క



C.V.V. (January'09).p65 Shreesai Graphics Proof 16

గుణమును, దాని అధికారి స్వభావ ఊహలను అది తన ఆది లెవెల్స్ నుండి ప్రకాసింప చేసి దాని ప్రతాపమును అది చూపును.

అన్ని స్వభావ స్థితులను సంకలన పరచి తన అధికార అస్థిత్వములను, జన్మ పరంపర యందు ప్రతి స్వభావము తన అధీనము నందు ఉండునట్లుగా చూసుకొనుటయే ఈ విశ్వము యొక్క బ్రహ్మ ప్రకృతుల పరిణామ ప్రక్రియ. అది కర్మాధీనత్వమును కాపాడుకొనుచూ పరిణామ క్రమమును కొనసాగించుకొనుచున్నది. ఈ కర్మ అనేది ఈ విశ్వము యొక్క ఉష్ణ స్థితుల వలన ఏర్పడినది. కర్మ occult, ecult ల మిశ్రమము అయిన ఉష్ణము నుండి ఆవిర్భవించినది. ఈ ఉష్ణ స్థితులు 10th grade కాస్మాస్‌కు పరిమితము. మన యోగము 10th గ్రేడ్‌లోని ఈ ఉష్ణ స్థితులయిన 100 రూప విభాగములకు అతీతముగా సత్య నిత్య అమృత రూప నిర్మాణము చేయ తలపెట్టినది.

మనము ఈ విశ్వము నందు పరిణామ క్రమమును పొందుచున్నందువలన విశ్వ కర్మను మన కర్మగా భరించి మనలను ఉద్ధరించుకొను ప్రయత్నములో 100 భాగములుగా గల ఉష్ణ ఆవరణ స్థితులను క్రమముగా భరించుచూ ఒక్కొక్క స్థితిని ఒక్కొక్క మెట్టుగా ఎదుగుచూ ఎక్కుచున్నాము. ఎన్ని మహా కల్పములు దాటినను, 15 ఆవరణల వరకే ఎదుగుట వలన మనలను ఉద్ధరించుటకు New direct line పై నుంచి క్రింది స్థితిపై సరాసరి పనిచేసి అత్యున్నత స్థితిని మానవులకు అందించు

క్రియా విధానము వచ్చినది. మనము మన ఊహతో మనము ఎదగవలసిన next level ను శుభ్రపరచుకొని pure ప్రాణాతో నింపుటకు సిద్ధ పరచుకొన వలసి ఉన్నది. అందువలన సాధనకు అనుకూల పరిస్థితులను కలుగజేయుటయే మనము చేయవలసిన పని. మిగిలిన పనిని మన ప్రమేయము లేకుండా మన యొక్క అన్ని ఉష్ణ స్థితులను నింపి మనలను అత్యున్నత స్థితికి చేర్చును.

మాష్టరు గారు చెప్పిన ప్రకారము reasoning faculty లో (love) ప్రేమ అనేది పనిచేయుచున్నది. ఇది రూప స్థితులలో స్పందన ప్రతి స్పందనలను కలిగి ఉన్నది. ఇది రూప స్థితుల నుండి వృత్తులను వాటి మొదలులుగా మొదటి స్థితికి చేర్చును. ప్రేమ అనేది సంకలనీకరణకు ముఖ్య ఉపకరణగా కాస్మిక్ ఫీల్డ్ లో పనిచేయుచున్నది. సాధకులు సంకలనీకరణను నిరోధించవలయు నని ప్రేమను త్యాగము చేయవలయును. అప్రమేయ ప్రేమను అలవర్చుకొని తన జీవన ప్రయాణమును కొనసాగించవలయును.

సాధకునకు కావలసినవి Peace, purity, pure love, sympathy, cooperation అను పంచ సూత్రములను పాటించవలయును.

1. తనకు గాని తన తోటి సాధకులకు గాని దేనివలన ప్రశాంతత వస్తుందో దానిని చేయవలయును.



C.V.V. (January'09).p65 Shreesai Graphics Proof 17

2. సాధకుడు తన individuality తో తన అన్ని లెవెల్స్‌ను pureగా ఉంచుకొను ప్రయత్నమును చేయవలయును.

3. స్వార్ధపూరిత ప్రేమను కాక తోటి వారి individuality ని దాని కొరకు చేయు ప్రయత్నములను ప్రేమించాలి. తనలోని individuality జరుపు ప్రక్షాళన విపులీకరణ (evolve) చర్యలను ప్రేమించాలి. బంధ, అనుబంధ, రాగ, ద్వేష అతీతమైనదే pure love

4. పై కార్యక్రమములకు కావలసిన దయ (sympathy)ను ఈ యోగ సాధనకు సహకరించుచున్న మన శరీరము పైన చూపు స్థితిని కలిగి ఉండాలి.

5. పై విధానములు జరుగు క్రియా విధానములకు తన వంతు సహకారమును అందచేయాలి. అనగా సాధన చేయాలి.

6. వీటన్నింటిని పెంపొందించుకొని(develop) సరి అయిన పద్ధతిలో (adjust) అమర్చి వాటికి స్థిరత్వమును కలుగజేయమని ప్రార్ధించాలి.

పైన పేర్కొన్న అపరిగ్రహమునకు కొన్ని ఉదాహరణలు మనకు తెలిసినవి ఇక్కడ ప్రస్తావించుట సమంజసము. అవి మన అవగాహనకు సహకరించును. గమనించగలరు.

మాష్టర్ C.V.V. గారి డైరీలు చదివిన మనకు ఈక్రింది విషయములు తెలియును.

1. మాష్టర్ C.V.V. గారికి ఒక రోజు ప్రాక్టీస్ లో సరిగా వర్కింగ్ జరుగలేదు. వారు అందులకు కారణముగా

వంటావిడ భోజనము వడ్డించు నప్పుడు ఆమె ఆలోచనలు చెడుగా ఉండుట అని వ్రాసినారు.

2. ప్రతి సాధకుడు యోగ స్కూలుకు తెచ్చి సమర్పించిన వస్తువులను బట్టి వారి స్థితి గతులను నిర్ధారణ చేయుట.

3. సాధకులు తెచ్చిన పూజా ద్రవ్యములకు, తినుబండారములకు విలువను లెక్కగట్టి వాటి విలువను వారి వారి ఖాతాలలో జమవ్రాయుట

4. యమ్.టి.ఎ. గారు మాష్టరు గారిని భలానా సాధకుని నుండి అతను ఇచ్చు పదార్ధములను మొదలగు వాటిని తిరస్కరించు, అతని స్వభావము బాగుగా లేదు అని సలహా ఇచ్చుట.

5. సాధకులు ఆశ్రమమునకు తెచ్చిన కానుకలను నీ సొంతమునకు గాని నీ కుటుంబమునకు గానీ ఉపయోగించ వద్దు, ఆశ్రమము కొరకు మాత్రమే వాడ వలయును అని యమ్.టి.ఎ. గారు C.V.V. గారికి సూచించుట

6. సాధకులు ట్రీట్మెంట్ చేసేటట్లయితే ట్రిట్మెంట్ పొందే వారి వద్దనుండి దారి ఖర్చులు మాత్రవే తీసుకొనవలయును అని చెప్పుట.

పిడుగురాళ్ళ యోగా స్కూలులో దీనికి సంబంధించి జరిగిన విషయములు ఎన్నో ఇప్పటివరకు ప్రచురించిన విషయములలో కలవు. అవి కాక ఇంకా కొన్నింటిని ఇక్కడ ఉదహరించెదను.



1. పంతులు గారు అప్పుడప్పుడు తన ప్రక్కన ఉన్న సాధకులను బజారుకెళ్ళి మంచి సిగరెట్ తెమ్మనే వారు. వారు వాడే బ్రాండ్ సిగరెట్‌ను తేగలరు. మరి మంచి సిగరెట్ ఏమిటి? మంచి భావముతో అని మాత్రమే అర్ధము. ఇక్కడ వారు భావము గురించి మాత్రమే చెప్పినారు. అని గమనించాలి.

2. ఒకసారి పిడుగురాళ్ళలో యోగ సమావేశము జరుగుచున్నది. సాధకుల భోజన ఏర్పాట్ల కొరకు ఆరోజు ఒక సాధకుడు కావలసిన వెచ్చాలను సమకూర్చుట జరిగినది. ఆ రోజు మధ్యాహ్న భోజనము అయిన తరువాత ప్రతి సాధకుడు చెంబుపట్టుకొని బహిర్భూమికి వరుసగా వెళ్ళుట గమనించిన పంతులుగారు ఆరోజు తెచ్చిన వెచ్చాలను మొత్తము వెనుకకు పంపించివేసిరట.

3. మా గైడ్ గారు అయిన JKM గారు వారి దగ్గిరకు వచ్చిన సాధకులు అప్పుడప్పుడు ఇచ్చిన డబ్బును వారి ఎకౌంట్ పుస్తకములో యోగ స్కూల్ పేర జమవ్రాసుకొని సమావేశములకు పిడుగురాళ్ళ వచ్చినప్పుడు ఖర్చు వ్రాసుకొని తీసుకొని వచ్చిదే ముడి పీటమీద పెట్టుట మాకు తెలిసిన విషయమే.

4. అదే విధముగా RKMగారు యోగా స్కూలు డబ్బు నాదెగ్గిర ఇంత ఉన్నది. ఇది యోగా స్కూలు అవసరములకు ఖర్చుపెట్టండి అని ఇచ్చుట జరుగుచునే ఉన్నది.



C.V.V. (January'09).p65 Shreesai Graphics Proof 18

5. నాగరాజు గారు మౌత్ కాన్ సర్ తో బాధ పడుచున్న రోజులలో JKM గారు ఫోను చేసి ట్రీట్మెంట్ చేయమని చెప్పు నా ప్రయత్నము నేను చేస్తాను అని అడిగినారు. కానీ నాగరాజుగారు నా బాధ నేను పడతాను అలాంటిదేమీ వద్దు అని చెప్పినారు.

6. మానాన్న రామలింగయ్యగారు, వారి కజిన్ బ్రదర్ అయిన రామక్రిష్ణయ్య గారికి ముడ్డి వెళ్ళుకొని బయటకు వచ్చే జబ్బు వచ్చి బాధ పడుచుంటే ఆయనకు ట్రీట్మెంట్ ఇచ్చేవారు. రామక్రిష్ణయ్యగారు రోజూ మా యింటికి వచ్చి ట్రీట్మెంట్ పొందే వారు. వారు ఇంటికి వస్తే చాలు ఇల్లంతా కంపుగా ఉండేది. కొన్ని రోజులు గడిచిన తరువాత ఇంట్లో మాకు అందరికీ ముడ్డి తీపు మంటలతో మేము కూడా బాధ పడుచుండెడివారము. ఒక రోజు సాయంత్రము దేముడి గూట్లో ఉన్న మామిడి పండును నాకు చూపించి రామక్రిష్ణయ్య తను పడుచున్న బాధను భరించలేనిదిగా ఉండుట వలన ఆపరేటరుకు ఏమి అయినా పరవాలేదు నాకు మాత్రము ఈ జబ్బు తగ్గిపోవాలి అని అనుకొనినాడు. అందుకని రేపటి దాకా ఈ పండును ముట్టుకొనరాదు అనుకోని కూడా ఈరోజే తినదలచుకున్నాను. మహా అయితే ఏమవుతుంది ఈ శరీరము పోతుంది అంతే కదా అని చెప్పి ఆపండును తిన్నాడు. ఆ మరుసటి రోజు ఉదయము 9 గంటల ప్రాంతములో చనిపోయినాడు.



C.V.V. (January'09).p65 Shreesai Graphics Proof 19

పైన చెప్పిన ఎన్నో విషయములను గమనించి సాధకుడు అపరిగ్రహిగా ఉండుట మంచిది. కానీ మనము ఉన్నది సంఘసమాజములో. మన జీవన విధానమును ఒక సంఘజీవిగా, ఒక సాధకుడిగా గడుపుట చాలా కష్టము. అందువలన సాధకుడు సాధ్యమయినంతవరకు అపరిగ్రహముగా ఉండాలి. పరిగ్రహించ వలసి వచ్చిన దానిని exhaust చేసుకొన వలసిన విషయమును స్ఫురణకు తెచ్చుకొనుచూ ఉండ వలయును.

"Picture marking begining the sky, root out surface looking the sky"

అను నామమును ప్రాక్టీసు చేయుచూ గ్రహించిన దానిని గురించి ఆలోచించుచూ తనలో గల దాని సంబంధ వృత్తులను సమూలముగా నాశనము కావలయునని దృఢ సంకల్పమును పెట్టుకొనవలయును.

మనకు తెలిసి గ్రహించవలసి వచ్చినప్పుడు దాని మాష్టరుగారి ఫుటో వద్ద ఉంచి అక్కడ ఒక నిద్ర చేయించి ఆతరువాత దాని మీద సింబల్ వేసుకొని అప్పుడు దానిని గ్రహించ వలెను.

పైన చెప్పిన విషయములను అవగాహన చేసుకొని యోగ సాధన చేయుట మంచిది.

# గుంటూరు

మాస్టర్ C.V.V. యోగా ఫ్రెండ్స్ సొసైటీ ఆడిటర్ శ్రీనివాసమూర్తిగారి సహకారంతో అరండల్‌పేటలోని సంస్కృత కళశాలలో 31-12-08 సంవత్సరం ఉదయం 6గం॥ నుండి మరునాడు ఉదయం 7 గంటల వరకు డిసెంబర్ కాల్ యోగ సమావేశంను నిర్వహించి నారు. దాదాపు 130మంది యోగ మిత్రులు పాల్గొన్నారు. ఉదయం 6గం॥ జనరల్ ప్రార్థన మధ్యాహ్నం 12 గం॥ మెరిడియన్ ప్రార్థన సాయంత్రం 6గం॥ జనరల్ ప్రార్థన రాత్రి 12 గం॥ మరల మెరిడియన్ ప్రార్థనతో పాటుగా ఉదయం 174 మాస్టర్ ఎడ్జెస్టమెంట్ సాయంత్రం బ్రీతింగ్ ప్రినిస్‌పల్‌సు రాత్రి 7గం॥ నుండి 8 గంటలవరకు ఆరోగ్య ప్రార్థనలు సాధన చేశారు. సీనియర్ సాధకులు మాస్టరుగారి గురించి వారి యోగసాధనా విధానాన్ని గురించి పన్యసించారు. 1-1-09 ఉదయం 6గం॥ ప్రార్థనతో సమావేశం సమాప్తం చేయబడినది. సాధకులందరికీ భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసినాము.

ఇట్లు
మాస్టర్‌గారి సేవలో
యమ్. యస్. రామోహనరావు



C.V.V. (January'09).p65 Shreesai Graphics Proof 20

**MASTER C.V.V. BRIKTHA RAHITHA THARAKA RAJA YOGA TRUST**
LINGAPILLI RAMA RAO, Managing Trustee
D.No. 5-7/2-2/16, IInd Lane, K.L.Rao Nagar, Chittinagar, VIJAYAWADA - 9.

మాస్టర్ సి.వి.వి. నమస్కారము

ప్రియమైన యోగమిత్రులారా!

విజయవాడ నగరము పవిత్రమైన యాత్రా స్థలమని ఇచ్చట యోగా స్కూలు నిర్మాణము జరగవలెనని ఎం.ఎన్.గారు ఒకప్పుడు సంకల్పించినారని శ్రీ విద్యారణ్యులు చెప్పారు. అందువలన విజయవాడలో యోగా స్కూలు కొరకు చిరస్థాయిగా భవన నిర్మాణము చేసుకుందామనే కల నిజము చేసుకోవలసిన బాధ్యత మన అందరిపై యున్నది.

విజయవాడలో యోగాస్కూలు భవన నిర్మాణము కొరకు శ్రీ యమ్.రాజారావు గారు ఇచ్చిన 206 చ॥గ॥ స్థలములో (విజయవాడ సింగ్‌నగర్ ఫ్లైఓవర్ దగ్గరలో ఇందిరానాయక్ నగర్ నందు) డిసెంబర్ 4న మాస్టర్ సి.వి.వి. భృక్తరహిత తారక రాజయోగ ట్రస్ట్, విజయవాడ వారు పని ప్రారంభించి ఇప్పటికి సుమారు 40 శాతం పని పూర్తి చేసినారు. మిగిలిన 60 శాతము పని పూర్తి చేయుటకు విరాళము కొరకు ఈ విజ్ఞప్తి చేయుచున్నారు. కనుక యోగ మిత్రులందరు తమ తమ శక్త్యానుసారము విరాళములు ఇచ్చి ఈ బృహత్ కార్యక్రమము పూర్తి చేయుటకు సహకరించి మాస్టర్ గారి ఆశీర్వాదమును పొందగలరని విజ్ఞప్తి చేయుచున్నారు.

ఈ ఆవశ్యకత పరిపూర్ణత కొరకు విరాళములు ఇవ్వదలచిన దాతలు నగదు / ఎం.ఒ. / డి.డి. / చెక్కులు / వస్తు రూపములో మన ట్రస్టు అనగా Master C.V.V. Bhriktha Rahitha Tharaka Raja Yoga Trust, Vijayawada పేరున పంపగలరు. ఆంధ్రాబ్యాంకు ఎకౌంట్ నెం. 0504011 00070337 (ఆన్‌లైన్ ఎకౌంట్ నెంబరు)